

# నైతిక మరణం

ఎస్. భాస్కర రామం




రైల్వే స్టేషన్లో వేసన ప్లాస్టిక్ కుర్చీలో కూచుని లోకల్ రైలు కోసం చూస్తున్నాను రైలు రావడానికి ఇంకా చాలా టైముంది ఈ లోపులో వెళ్ళవల్సిన అజంతా ఎక్స్ప్రెస్ ప్లాట్‌పారం మీద రడీ గా ఉంది అది బయలుదేరబోతోంది అన్నట్లుగా కూత వినిపించింది ప్లాట్‌పాం మీద సంచలనం మొదలయింది ఆత్మీయతని వ్యక్తం చేసుకుంటూ కౌగలింతలు షేక్‌హాండ్లు పాదాబివందనాలు కానిచ్చి రైలు ఎక్కుతున్నారు ప్రయాణీకులు ఇక్కడ ఉండిపోతున్న వాళ్ళ ఆత్మీయులు వాళ్ళకి ఉచితరీతిని వీడ్కోలు చెబుతున్నారు కొందరు వెళ్ళే వాళ్ళకంట నీరయితే తమవాళ్ళు దూరమవుతున్నందుకు కొందరు ఇక్కడ ఉండే వాళ్ళు కంట నీళ్ళు తుడుచుకుంటున్నారు తనకు ఎవరి అంతరంగాలతోను సంబందం లేదన్నట్లు రైలు మరోమారు మీంకరించి ఎందరినో విడదీస్తూ మరెందరినో కలుపబోతూ నెమ్మదిగా బయలు దేరింది ప్లాట్‌ఫాం మీద జనం చేతులూపుతూ వీడ్కోలు చెబుతుండగా రైలు ప్లాట్‌పారం విడిచి ఎళ్ళింది జనం హడావిడిగా స్టేషన్ బయటికి పరుగులు తీస్తున్నారు రెండు నిమిషాల్లో సంచలనం సర్దుమణిగింది లోకల్ రైలు అరగంట లేటు అంటూ ఎనౌన్సుమెంటు వినిపించింది ఈ లేటు పోటు నాకు అలవాటే అయినా అబ్బా! అని బారంగా నిశ్వసించి చేతిలో ఉన్న వీక్లీ తెరిచాను ఇంకా అరగంట గడపాలి అనుకుంటూ ఓ కథలో లీనం అయ్యాను కథ మంచి పట్టులో ఉండగా నా కాలికి ఎదో మెత్తగా తగిలింది తల త్రిప్పి చూసాను ఓ చంటిపిల్ల క్రింద పడి లేచి ఆడుకుంటోంది ఆ పిల్ల నా కాలికి తగిలిందన్న మాట అనుకుని నా దారిన మళ్ళీ కథలో నిమగ్నమయ్యాను మళ్ళీ ఆ పిల్ల నా పాదం తాకింది తల త్రిప్పకుండా కాళ్ళు సర్దుకున్నాను ఓ నిమిషం తరవాత ఆ పిల్ల మళ్ళీ నా కాళ్ళు తాకింది ఈమారు తల తిప్పి చూసాను ఆ పిల్లని పట్టుకుని ఇంకో చిన్నపిల్ల కనబడింది ఆ పసిపిల్లని ఇది ఎత్తుకుని పోతుందిలే అనుకున్నాను కాని ఆ చిన్నపిల్ల ఈ పసిపిల్లని నా కాళ్ళ దగ్గిర పెట్టింది ఆ పసిపిల్ల చేతులు నా పాదాలు తాకేటట్లు అసలు సంగతి నా కప్పుడు అర్ధమయింది తీక్షణంగా ఆ పెద్దపిల్ల కళ్ళలోకి చూసాను అది చేతులు జోడించి నాకేసి దీనంగా చూస్తూ ఓ గజం దూరంలో నిలబడింది ఈ పిల్లకి సుమారు ఎనిమిదేళ్ళు ఉంటాయి చింపిరిజుట్టు సబ్బు ముఖ మెరుగని ఒళ్ళు బాగా మాసిపోయి ఎదో చుట్ట బెట్టుకున్నట్టున్న లంగా జాకెట్టు కేవలం తిండి తప్ప మరో వ్యాసంగం లేనట్లున్న ఆమె వాలకం అది పొట్టమీద కొట్టుకుంటూ అయ్యా! ఆకలి!! అంది నేను ఆ పసదానికేసి చూసాను ఇంకా బ్రతుకంటే తెలీని ఆ పసిపిల్ల ఉత్సాహంగా కేరింతలు కొడుతోంది అది నా రెండో కూతురు వయస్సుదే ఒక్కక్షణం నా హృదయం జాలితో నిండిపోయింది వెంటనే జేబులో చెయ్యి పెట్టి పైసలు తియ్యబోయాను

కానీ అంతలోనే ఆగిపోయాను నేను ఇలా ధర్మం చెయ్యటం దర్మమా కాదా అన్న మీమాంస బయలు

దేరింది ఆ ఎల్లలు దరిద్రపు బాదలో ఉన్నారు కాదని కాదు కాని దానికి ఇది పరిష్కారమా? ఇప్పుడు నేను గొప్పగా ఓ పది పైసలు దర్మం చేసినంతలో వాళ్ళ ఈతి బాదలు తీరిపోవు కాని ఈ అడుక్కోవడమనే అంటువ్యాదిని ప్రోత్సహించినవాడినవుతాను ఎల్లల్ని కని ఇలా లోకం మీదికి వదిలే వాళ్ళకి బుద్ధి రావాలి ఈ సువిశాల ప్రపంచంలో ఎన్నో జీవితాలు వాటిని ఈడేర్చడానికి ఎన్నో తాపత్రయాలు ఎవరిని ఎవరు ఆదుకోగలరు ఎవరి బాదలు వారివి! ఇతరులు ఎదో చేస్తారనే లేక చెయ్యాలనే బావన ఇలా చిన్నతనం నుంచి మొదలయే అస్కారం ఇవ్వకూడదు ఈ చెడును సంస్కరించాలి

అయ్యా! అందా ఎల్ల

ఆ పిల్ల కుంటిదికాదు గుడ్డిది కాదు మూగది కాదు అది ఎదైనా పని చేసుకోలదు అది అడుక్కు బ్రతకాలని కోరుకుంటోంది పైగా ఆ పసిదానికి కూడా శిక్షణ ఇస్తోంది నాలో మరింత అసహనం కలిగింది లేదు వెళ్ళు! అన్నాను నిక్కచ్చిగా

అపిల్ల నిరుత్సాహంగా ప్రక్క వరసలో కుర్చీలవైపు వెళ్ళింది అక్కడున్నవాళ్ళు కూడా కొందరు అసహనంగా ముఖం తిప్పుకున్నారు ఆ పసదాన్ని అలా కాళ్ళమీద వేస్తున్నందుకు కొందరు అసహ్యించుకుంటున్నారు కొందరు దాన్ని తిడుతున్నారు కొందరు పోనీలే అని పైసలు వేస్తున్నారు ఈ వయసునుంచే వీళ్ళు ఇలా పారసైట్లలాగ బ్రతకడం అలవాటు చేసుకుంటున్నారు దీన్ని గురించి ఎవరూ పట్టించుకోరు వ్యవస్థని గురించిన ఆలోచన కొంచం కూడా లేదు వీళ్ళ బాద పడలేక కొందరు పుణ్యం కోసం కొందరు పైసలు పడేస్తున్నారు బాద్యతగల పౌరునిగా నేను ఆలోచనా తరంగాల్లో మునిగి ఉన్నాను

ఇంతలో వాళ్ళు నాకు కొంచం దగ్గరగా నేలమీద కూచున్న ఓ పయసు మళ్ళిన వ్యక్తి దగ్గర కెళ్ళారు తన మూటలు జాగ్రత్తగా చూసుకుంటున్నాడు అతను మామూలుగానే ఈ చిన్న ఎల్ల ఆ పసిదాన్ని అతడి కాళ్ళమీద పడేసింది నేను దీక్షగా వాళ్ళని చూస్తున్నాను అతను వాళ్ళకి ఏం దర్మం చేస్తాడు? అతని జీవన ప్రమాణమే అంతంత మాత్రం అనుకుంటున్న నాకు అతని ప్రవర్తన చూసి ఆశ్చర్యం కలిగింది ఆతను తన కాళ్ళ దగ్గర ఉన్న పసిఎల్లని చేతిలోకి తీసుకున్నాడు చేతులు జోడిస్తూ దూరంగా నిల్చున్న ఆ చిన్న పిల్లని తన దగ్గరికి రమ్మని సైగ చేశాడు ఆమె వచ్చింది ఆ పిల్లని తన పక్కన కూచోపెట్టుకున్నాడతను ఓ మూట విప్పి తను తెచ్చుకున్న రొట్టెలలో ఓ రెండు తీసి ఓ కాగితంలో అవిపెట్టి ఆ చిన్న పిల్ల చేతిలో పెట్టాడు ఇవి మీరిద్దరూ తినండి పైసలు పట్టుకెళ్ళి మీ అమ్మకి వాళ్ళకి ఇయ్యకండి వాళ్ళు తినేస్తారు అన్నాడు

ఆ చిన్న ఎల్ల అతడి కేసి అయోమయంగా చూస్తోంది

నువ్వు కూడా ఏవైనా చిన్న చిన్న పనులు చెయ్యడం నేర్చుకో పాపా పెద్దదాని వవుతున్నావు ఇంక అడుక్కోవడం మానెయ్యాలి అడుక్కోవడం తప్పు వెళ్ళు అన్నాడు ఆ చిన్న పిల్ల పసదాన్ని చంకనేసుకుని అతనికేసి అలాగే చూస్తూ చిన్నగా అడుగులు వేసుకుంటూ వెళ్ళి పోతోంది అప్పుడప్పుడే లోకాన్ని అర్ధం చేసుకుంటున్న ఆ పిల్లకి అతని హిత బోద బాగా వంట బట్టినట్టు కనుపించింది దూరంగా వెళ్ళిపోయి మరొక్క మారు అతన్ని చూసి చేతులు జోడించి ఆ చంటిపిల్లని చంకనేసుకుని కనుమరుగయి పోయింది ఆ పిల్ల

ఆ వ్యక్తి చూపించిన ఇంగిత జ్ఞానానికి నేను ఒక్క క్షణం విచలితుణ్ణయ్యాను అతను ఏం చదివి ఉంటాడు? నాతో పోలిస్తే అతని జీవన ప్రమాణ మెంత? అతను పరిస్థితిని తన చేతిలోకి తీసుకుని తాను నమ్మిన మార్గాన మార్పు కోసం తనవంతు ప్రయత్నం చేస్తున్నాడు మరి నేను? సిద్ధాంతాల చాటున తర్కపు మాటున నా స్వార్థ పరత్వాన్ని కప్పి పెట్టుకుని శుష్క ఆలోచనతో ఆత్మవంచన చేసుకుంటూ నా వ్యక్తిత్వాన్ని చంపుకుంటున్నాను నా విద్యుక్త దర్మం ఏమిటి? కనీసం ఆ వ్యక్తిపాటి విశాల దృక్పదం నేను ప్రదర్శించ లేక పోయేను నాతో ప్రారంబమయిన అంతర్మదనం నన్ను నిలువునా చీల్చసాగింది నా చదువు ఆలోచనా పటిమ తర్కజ్ఞానము అన్నీ కలిపి నన్ను చావు దెబ్బ తీశాయి నేను నైతికంగా చచ్చిపోయాను. □

# ఇ·వేమన·పద్యాలు




విను వివేకమనెడి వింత గొడ్డలిచేత
నలయ విద్యయనెడు నడవి నఱకి
తెలివి యనెడు గొప్ప దీపంబు చేబట్టి
ముక్తి జూడవచ్చు మొనసి వేమ.